జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | శనివారం 26 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 63 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

# బీఆర్ఎస్ పట్టు




**ఇటీవల కేసీఆర్‌ను కలిసిన మన్నె గోవర్ధన్‌రెడ్డి... తలసాని కుమారుడి ఆసక్తి?**

**2 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో పట్టుకు వ్యూహం.. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్‌పై ఫోకస్**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పోటీతో 'బీసీ' కోసం అన్వేషణ.. వరంగల్--ఖమ్మం--నల్లగొండ అభ్యర్థిగా 'ఏనుగుల'!**

**ఖైరతాబాద్‌లోనూ బలమైన అభ్యర్థి కోసం కసరత్తు.. జిల్లా, మండల, కార్పొరేషన్ల ఎన్నికలకూ సమాయత్తం**

హైదరాబాద్

రాష్ట్రంలో మరోమారు వరుస ఎన్నికల సందడి తెరమీదకు వస్తుండటంతో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కొత్త పంథాలో సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగాలని భావిస్తోంది. గతంలో కొన్ని ఎన్నికలకు దూరంగా ఉండి రాజకీయంగా నష్టపోయిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని సమీప భవిష్యత్‌లో జరిగే అన్ని ఎన్నికల్లోనూ సర్వశక్తులూ ఒడ్డాలని పార్టీ నిర్ణయించింది. ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక మొదలుకొని శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల్లో సత్తా చాటాలని అనుకుంటోంది. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్, వరంగల్ కార్పొరేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలకూ పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేసేదిశగా బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది.

మండలి పట్టభద్రుల స్థానాల్లో..: శాసనమండలి పట్టభద్రుల కోటాలో 'వరంగల్--ఖమ్మం--నల్లగొండ', 'హైదరాబాద్-- రంగారెడ్డి--మహబూబ్‌నగర్' స్థానాల్లో పార్టీ అభ్యర్థులను బరిలోకి దించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ప్రస్తుతం 'హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్'పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఉన్న దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కుమార్తె వాణీదేవి మరోమారు పోటీకి విముఖంగా ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త అభ్యర్థిని బరిలోకి దించాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

**'బీసీ'సామాజికవర్గం నుంచి వెతుకులాట**

'వరంగల్--ఖమ్మం--నల్లగొండ'పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గతంలో పోటీ చేసి ఓటమిపాలైన ఏనుగుల రాకేశ్‌రెడ్డికే మరోమారు అవకాశం ఇవ్వడం దాదాపు ఖాయమైంది. ఈ నేపథ్యంలో 'హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్'స్థానం నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని బరిలోకి దించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. స్పోర్ట్స్ అథారిటి మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే బీసీ సామాజికవర్గానికి చెందిన ఓ కేంద్ర ప్రభుత్వ కేడర్‌కు చెందిన అధికారి, మరో హైకోర్టు న్యాయవాది పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నా , ఆర్థికంగా బలమైన వ్యక్తి కోసం అన్వేషణ సాగుతున్నట్టు ప్రచారం. మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ కుమారుడు కాసాని వీరేశ్ కూడా పోటీకి ఆసక్తి చూపుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీసీ సామాజికవర్గానికి చెందిన ఓ మాజీ మంత్రిని కూడా బరిలోకి దింపితే ఎలా ఉంటుందనే కోణంలో బీఆర్ఎస్‌లో చర్చ జరుగుతోంది.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి



**పిఎసిఎస్ చైర్మన్గా జనార్ధన్ రెడ్డి బాధ్యతలు**

**చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారం**

**సొసైటీని అన్ని విధాల అభివృద్ధి చేయాలి**

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

# గణపయ్యకు ఘన వీడ్కోలు.. లడ్డూలకు లక్షల వేలం


**చేవెళ్లలో పలు చోట్ల హోరాహోరీగా వేలం**

**రూ.2.80 లక్షల వరకు పలికిన ధర..**

**ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు, స్థానికులు**



# నిర్విఘ్నం.. నిమజ్జనం



**భక్తజన సందోహం మధ్య సెక్రటేరియట్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు తరలుతున్న ఖైరతాబాద్ గణేశుడు**

**ఉదయం 9:35కి ప్రారంభమైన ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్ర**

**మధ్యాహ్నం 2:45 నిమిషాలకు హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం**

**ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన మంత్రి పొన్నం, డీజీపీ తదితరులు**

ఖైరతాబాద్/లక్డీకాపూల్:

ఖైరతాబాద్‌లో కొలువుదీరిన శ్రీ పంచముఖ సంకటహర మహాగణపతి నిమజ్జనం నిర్విఘ్నంగా పూర్తయింది. 69 అడుగుల ఎత్తులో విశేష పూజలందుకున్న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన ఘట్టాన్ని కేవలం 6 గంటల 20 నిమిషాల్లో పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం 9:35 నిమిషాలకు ప్రారంభమైన శోభాయాత్ర సాగర తీరానికి చేరుకోగా ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నంబరు 4 వద్ద మధ్యాహ్నం 2:45 నిమిషాలకు నిమజ్జనం పూర్తయింది. గురువారం అర్ధరాత్రి తర్వాత ఖైరతాబాద్ మహాగణపతిని భారీ వాహనంపై ఉంచారు. అంతకుముందే రాత్రి 8 గంటలకు కలశపూజ నిర్వహించి విగ్రహ నిమజ్జన ఏర్పాట్లను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు శోభాయాత్ర ప్రారంభం కావాల్సి ఉండగా, మహాగణపతిని లిఫ్ట్ చేసి వాహనంపై ఉంచే క్రేన్‌కు సాంకేతిక లోపం రావడంతో ఉదయం 9:35 నిమిషాలకు ప్రారంభమైంది. మహాగణపతి 2:45 నిమిషాల సమయంలో.. అధికారులు అప్పటికే మార్క్ చేసి ఏర్పాటు చేసిన రెడ్ ఫ్లాగ్‌ల మధ్యలో నీటిని తాకుతూ మెల్లగా గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాడు. గత సంవత్సరం మధ్యాహ్నం 1:45 నిమిషాలకు సంపూర్ణ నిమజ్జనం కాగా, ఈ సంవత్సరం గంట ఆలస్యంగా నిమజ్జనం పూర్తయింది. మహాగణపతిని పైకి లిఫ్ట్ చేసి 30 నిమిషాలు గాల్లోనే ఉంచి నలువైపులా తిప్పుతూ గంగమ్మ ఒడిలో మార్క్ చేసిన ప్రాంతంలో నిమజ్జనం చేశారు. క్రేన్ ఆపరేటర్ బల్విందర్‌సింగ్ చాకచక్యంగా మహాగణపతి నిమజ్జనం చేయించారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా నిమజ్జనం పూర్తి కావడంతో పోలీసులు, అధికారులు, సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు సంతోషంగా డ్యాన్స్ చేశారు. పాటలకు స్టెప్పులు వేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. హైదరాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో గణేశ్ నిమజ్జనోత్సవం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన అన్ని ఏర్పాట్లు చేపట్టిందన్నారు. శుక్రవారం నగరంలో గంట పాటు నిమజ్జన ప్రాంతాల్లో ఏరియల్ వ్యూ ద్వారా సంబంధిత ఉన్నతాధికారులతో కలసి మంత్రి పరిశీలించారు. ఏరియల్ వ్యూ అనంతరం బేగంపేట విమానాశ్రయంలో మీడియా సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్, సీపీ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలాతో కలసి మంత్రి పొన్నం మాట్లాడారు. 11వ రోజు గణేశ్ నిమజ్జనం సందర్భంగా సంబంధిత రూట్లు, నిర్దేశించిన పాయింట్లలో నిరంతరం వివిధ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

# లడ్డు వేలం పాటలో.. నందిగామ మండలంలోని సిడి తాండ సరికొత్త రికార్డు

**రూ.5 లక్షల77వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్న పాత్లావత్ కిషన్ నాయక్ కుటుంబ సభ్యులు**

**కొత్తూరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** వినాయకుని లడ్డూ వేలం పాటలో నందిగామ మండలం సిడితండా సరికొత్త రికార్డు సృష్టించింది.సిడి తాండలో నెలకొల్పిన వినాయకుని లడ్డు వేలంపాట సర్పంచ్ గబ్రు చౌహాన్,గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు చేజిక్కించుకొని తమ ఇంట ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు నింపుకోవాలని గిరిజన నేతలు పోటీ పడ్డారు. ఉత్కంఠ భరితంగా సాగిన లడ్డు వేలం పాటలో రూ.5 లక్షల 77వేల రూపాయలకు ప్రముఖ వ్యాపారవేత్త పాత్లావత్ కిషన్ కుమారులు పాత్లావత్ రాములు నాయక్, డాక్టర్ శ్రీనివాస్ నాయక్ లు కైవాసం చేసుకున్నారు. దక్కించుకున్నారు.ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు లడ్డు దక్కించుకున్న రాములు నాయక్ ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ.. తొమ్మిది



రోజులపాటు పూజలు అందుకున్న మహాగణపతి లడ్డును వేలంపాటలో దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గణనాథుడి కృపాకటాక్షం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించేలా దీవించమని గణనాధుని వేడుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ వైస్ ఎంపీపీ ఎం మంజుల తులసి రామ్ నాయక్,ఉపసర్పంచ్ రవీందర్ నాయక్,వార్డు



సభ్యులు పాత్లావత్ బుజ్జి శంకర్ నాయక్,శాంతి శ్రీను,పాత్లవత్ శ్రీను నాయక్,పత్తి శీను, మెగావత్ నాగేష్,మాజీ వార్డు సభ్యులు లింబ్య నాయక్ , చందర్ నాయక్,మాజీ డైరెక్టర్ రూప్ సింగ్,హేమంత్ నాయక్, గోవింద్ నాయక్,కిషన్ నాయక్, సేవియా,మూడవత్ బాబు,కోటేష్ ,సురేష్,దీప్లా, జటావత్ రమేష్,బేకరీ రమేష్,పి కిషన్,రెడ్యా,బాబు, ఎం రమేష్,నరేష్, వాసు, చందర్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ అల్వాల్ జ్యోతినగర్ కాలనీలో ఏళ్లుగా వీధి దీపాల కరువు

**చీకట్లోనే కాలనీ వాసుల అవస్థలు.. పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**అల్వాల్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** అల్వాల్‌లోని ఓల్డ్ అల్వాల్ జ్యోతినగర్ కాలనీలో ఏళ్లుగా వీధి దీపాల సమస్య కొనసాగుతున్నప్పటికీ పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. కాలనీలో అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటి కారణంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.వీధి దీపాల నిర్వహణ బాధ్యత ఎవరిదనే విషయంపై అధికారులు, సంబంధిత విభాగాల మధ్య స్పష్టత లేకపోవడంతో సమస్య మరింత జటిలమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా సమస్య ఉన్నప్పటికీ శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోకపోవడంపై కాలనీ వాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో చీకటి అలుముకోవడంతో రోడ్లపై రాకపోకలకు ఇబ్బందులు, ప్రమాదాల భయం నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఇబ్బందులు మరింత తీవ్రంగా ఉంటున్నాయని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? అంటూ కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను పలకరించే ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు జ్యోతినగర్‌లో ఏళ్లుగా కొనసాగుతున్న వీధి దీపాల సమస్యపై దృష్టి సారించాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే కాలనీని పరిశీలించి, వీధి దీపాలను



ఏర్పాటు చేసి ప్రజలకు భద్రమైన రాకపోకలకు అవకాశం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మత సామరస్యాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలు

**సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్**

**కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**

**బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి నిమర్జనం**

**కొత్తూరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** మత సామరస్యాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్,కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన



వినాయక మండపానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ బాసు నాయక్,సిఐ నాగార్జున రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హిందూ, ముస్లింలు, క్రిస్టియన్లు ఎలాంటి గొడవలకు తావు లేకుండా శాంతియుతంగా తమ తమ పండుగలను నిర్వహించుకోవాలని



వారు హితవు పలికారు.ఈ సందర్భంగా కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ..అలాగే సైబర్ నేరాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ పోస్టర్ ను సిఐ నాగార్జున రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మని చరణ్,సలీం,ఖలీం,అహ్మద్,జహీర్,శ్రీహరి,జావీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి వేడుకలు

**బోయినపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** అంత్యోదయ, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాల ద్వారా సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకున్న మహనీయుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి వేడుకలను ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతీయ జనసంఘ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దీనదయాళ్ ఉపాధ్యాయ జీవితం, దేశం పట్ల ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన 1916 సెప్టెంబర్ 25న జన్మించారు. 1942లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్‌గా బాధ్యతలు స్వీకరించి తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేశారు.అనంతరం భారతీయ జనసంఘ్ నిర్మాణం, విస్తరణలో కీలక పాత్ర పోషించారు.ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం భారతీయ ఆలోచనా విధానంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని నాయకులు పేర్కొన్నారు.రచయితగా, తత్వవేత్తగా, రాజకీయ ఆలోచనాపరుడిగా దీనదయాళ్ ఉపాధ్యాయ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.నేటి యువత దీనదయాళ్



ఉపాధ్యాయతో పాటు శ్యామ ప్రసాద్ ముఖర్జీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, వీర్ సావర్కర్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ప్రముఖుల జీవిత చరిత్రలు, దేశం కోసం వారు చేసిన త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు అన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి, మనోజ్, శేఖర్, కార్తిక్, రవి, గిరీష్, నాగరాజు, హర్షిత్ సింగ్, సాయి, అశోక్, నర్సింగ్ రావు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు రాంకిషన్ జీ, నారాయణ జీ, గోపాల్ జీ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారంలో వినాయక లడ్డూకు విషయంలో విష్ణువర్ధన్ రెడ్డి బ్రదర్స్ హవ

**రూ.2.10 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి బ్రదర్స్**

**షాబాద్ సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి ):** షాబాద్ మండలంలోని రుద్రారం గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. భక్తుల సమక్షంలో నిర్వహించిన వేలంలో గణేష్ లడ్డూకు భారీ ధర పలికింది. మొదటి లడ్డూను కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి రూ.2.10 లక్షలకు కైవసం చేసుకున్నారు. రెండో లడ్డూను చిన్నోళ్ల శ్రీనివాస్ రెడ్డి రూ.85 వేలతో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, వినాయకుడి ప్రసాదమైన లడ్డూను దక్కించుకోవడం ఎంతో ఆనందంగా





ఉందన్నారు. భక్తి విశ్వాసాలతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గణపయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, రుద్రారం గ్రామం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నృత్యాలు, భజనలతో గ్రామంలో సందడి నెలకొంది. శోభాయాత్ర అనంతరం వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ర్యాపిడో 'ఓన్లీ' ఫుడ్ డెలివరీ యాప్ ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ మొబిలిటీ ప్లాట్‌ఫారమ్ ర్యాపిడో తన స్వతంత్ర ఫుడ్ డెలివరీ యాప్ 'ఓన్లీ'ను హైదరాబాద్‌లో ప్రారంభించినట్లు ర్యాపిడో, ఓన్లీ సహ-స్థాపకుడు అరవింద్ సంక శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెంగళూరు తర్వాత ఓన్లీ సేవలు అందుబాటులోకి వచ్చిన రెండో నగరం హైదరాబాద్ అన్నారు. జీరో-కమిషన్ మోడల్‌లో పనిచేసే ఓన్లీలో రెస్టారెంట్లకు కమిషన్ ఉండదని, వినియోగదారులు ఆహారం, డెలివరీకి మాత్రమే చెల్లిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు సూపర్‌స్టార్ నాని పాల్గొని క్యాప్టెన్‌లతో ముచ్చటించారని చెప్పారు. హైదరాబాద్‌లో ఓన్లీ ప్రారంభంతో క్యాప్టెన్‌లకు అదనపు సంపాదన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

# ఉద్యమకారుల ఐక్యత చాటుదాం

**యాదగిరిగుట్టలో ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవం**

**భారీగా తరలిరావాలని యాలాల మహేశ్వర్‌రెడ్డి పిలుపు**



**చేవెళ్ల సెప్టెంబరు 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్నట్లు ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. యాదగిరి గుట్టలోని లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ (జిట్టా బాలకృష్ణా రెడ్డి ప్రాంగణం)లో ఆదివారం ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉద్యమకారులు, ఉద్యమ నాయకులు, ఉద్యమాభిమానులు హాజరుకానున్నారని చెప్పారు. ఉద్యమకారుల హక్కులు, ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. వార్షికోత్సవ కార్యక్రమానికి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యాలాల మహేశ్వర్‌రెడ్డి కోరారు.

# విగ్నేశ్వరుని కృపతో సుఖ సంతోషాలతో ఉండాలి..

**మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ.**

**ఎస్ బీ పల్లి కురుమ సంఘ వినాయక మండప వద్ద అన్నదానం ఏర్పాటు.**



**కొత్తూరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** విగ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఎస్ బీ పల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. పూజల అనంతరం ఆమె అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దళితవాడలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్దకు చేరుకొని వార్డు సభ్యులు దండు తిరుపతి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# హామీల అమలుకు తెలంగాణ ఉద్యమకారుల పోరుబాట




**అల్వాల్ సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం నిర్వహించిన దీక్షలో కె. యాదగిరిరావు, సల్మాన్ రాజ్ పాల్గొని నిరాహార దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డా. ముప్కం రామకృష్ణ గౌడ్ హాజరై దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనేక మంది తెలంగాణ ఉద్యమకారులు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు, నష్టాలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారిని ఆదుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఉద్యమకారుల త్యాగాలకు తగిన గౌరవం కల్పించడంతో పాటు, వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో పాటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, ఏ.డి. దయాకర్, డోలి సుధీర్, అనంతుల సంతోష్, ముత్యాలు, శేరుపల్లి మల్లేష్, నగేష్, సత్తయ్య తదితరులు పాల్గొని ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు.

# మట్టిలో పుట్టి.. మట్టిలోనే లీనమై!

**మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ**
**చేవెళ్ల సీఐ కట్టా నరేందర్ రెడ్డి**
**పర్యావరణహితంగా మట్టి వినాయకుడి నిమజ్జనం**
**చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా వేడుకలు**





**చేవెళ్ల, సెప్టెంబరు 25(ప్రజా జ్యోతి):** మట్టి నుంచి రూపుదిద్దుకుని 11 రోజులపాటు పూజలందుకున్న గణనాథుడు తిరిగి మట్టిలోనే లీనమయ్యాడు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో మట్టి వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీఐ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో శిష్ మందిర్ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి నెలకొంది.

**పుష్కరిణిలో నిమజ్జనం**
11 రోజులపాటు ప్రత్యేక పూజలందుకున్న మట్టి గణపతిని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి పుష్కరిణిలో పర్యావరణహితంగా నిమజ్జనం చేశారు. అనంతరం నిర్వహించిన గణపతి లడ్డూ వేలంపాటలో డీఐ ఇన్‌స్పెక్టర్ సమరంరెడ్డి రూ.5 వేలతో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు.

**మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ**
సీఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకల్లో మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చన్నారు. సహజ మట్టితో తయారైన విగ్రహాలు నిమజ్జనం అనంతరం సులభంగా కరిగిపోవడంతో జలవనరుల్లో వ్యర్థాలు పేరుకుపోయే సమస్య తగ్గుతుందని తెలిపారు. పీఓపీ విగ్రహాలు, రసాయనిక రంగుల వినియోగం జలవనరులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున సహజ మట్టి, సహజ రంగులతో తయారైన విగ్రహాలను వినియోగించాలని సూచించారు. నిమజ్జనం అనంతరం మిగిలే సహజ మట్టిని మొక్కలు, కుండీలు, వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు. భక్తితోపాటు పర్యావరణ బాధ్యతను పాటించాలనే సందేశాన్ని మట్టి గణపతి నిమజ్జనం ద్వారా అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎస్ఐలు కోటేశ్వరరావు, శిరీష, రవీందర్‌నాయక్, వెంకటేశ్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జన వేడుకలు

**వేలం పాటలో 1,26,116 పలికిన లడ్డు ధర**





**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** వనస్థలిపురం ఆటోనగర్‌లో హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షులు పోకూరి శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య గణనాథుడికి నిత్యం విశేష పూజలు నిర్వహించారు. నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా శుక్రవారం గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు.

**లడ్డూకు భక్తుల్లో ప్రత్యేక విశ్వాసం**
మండపంలో నవరాత్రుల పాటు పూజలందుకున్న గణపయ్య లడ్డూకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అసోసియేషన్ అధ్యక్షులు పోకూరి శ్రీనివాస్ బాబు తెలిపారు. లడ్డూను దక్కించుకున్న భక్తులకు గణపయ్య ఆశీస్సులతో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమన్నారు. అందుకే ప్రతి సంవత్సరం లడ్డూ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ ఏడాది నిర్వహించిన వేలంపాటలో యాదగిరిరెడ్డి రూ.1,26,116లకు లడ్డూను దక్కించుకున్నారని తెలిపారు. గత ఏడాది కూడా యాదగిరిరెడ్డి రూ.1,25,116లకు లడ్డూను దక్కించుకున్నారని గుర్తుచేశారు.

**ఘనంగా నిమజ్జనోత్సవం**
నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ సభ్యులు గణనాథుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. గణపయ్య నామస్మరణతో ఆటపాటలు, నృత్యాలతో భక్తులు సందడి చేశారు. అనంతరం భక్తిశ్రద్ధల మధ్య సరూర్‌నగర్ చెరువులో గంగమ్మ ఒడికి గణపయ్యను చేర్చారు.
ప్రతి సంవత్సరం హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తామని పోకూరి శ్రీనివాస్ బాబు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు, భక్తుల సహకారంతో గణేష్ ఉత్సవాలను భక్తి, ఐక్యత, సేవాభావంతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**లడ్డు వేలం పాట భక్తుల విశ్వాసానికి ప్రతీక**
లడ్డు వేలంపాట కేవలం ఒక కార్యక్రమం కాదని భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ బాబు అన్నారు. ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని భవిష్యత్తులోనూ ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వినాయక నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. వెంకట్రావు, కోశాధికారి ఎస్ కృష్ణారెడ్డి,ఎస్. నర్సిరెడ్డి, ఎండి యాసిన్, కే.వెంకటేశ్వర్లు, బి.సత్తయ్య గౌడ్,పి. రంగనాథ బాబు, కే. మోహన్ రెడ్డి,ఎన్. చంద్రశేఖర్,ఎస్,కృష్ణారెడ్డి,కె.వి సుబ్బారావు,వి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో ఘనంగా వినాయకుడి నిమజ్జనం

**గంగమ్మ ఓడిన చేరిన గణనాథులు**
**హోరాహోరీగా సాగిన లడ్డూ వేలం**
**రూ.10.15 లక్షలకు మహాగణపతి లడ్డూ ప్రసాదం సంగం రమేష్ కైవాసం చేసుకున్నారు**
**35 వాహనాలతో సాగిన గణేష్ శోభాయాత్ర**
**ఒకేసారి తరలిన వినాయక విగ్రహాలు**
**పెద్దల మాట జగదాటం పెద్దల అడుగుజాడల్లో యువత**
**రూ.4 లక్షలకు జీవన్‌గూడ యెన్కెపల్లి క్రికెట్ టీమ్**
**రూ.2.15 లక్షలకు లడ్డూ దక్కించుకున్న కావలి సుభాష్**









**మొయినాబాద్: సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అన్ని వినాయక విగ్రహాలను ఒకేసారి నిమజ్జనానికి తరలించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణేష్ శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై బోలో గణేష్ మహారాజ్ అంటూ నినాదాలు చేశారు.యెన్కెపల్లి మహాగణపతి లడ్డూ ప్రసాదానికి నిర్వహించిన వేలం హోరాహోరీగా సాగింది. చివరకు లడ్డూ ప్రసాదాన్ని సంఘం రమేష్ రూ.10 లక్షల 15 వేలకు దక్కించుకున్నారు. అలాగే జీవన్‌గూడ యెన్కెపల్లి క్రికెట్ టీమ్ లడ్డూను రూ.4 లక్షలకు కైవసం చేసుకుంది. ముదిరాజ్ సంఘానికి చెందిన కావలి సుభాష్ రూ.2 లక్షల 15 వేలకు మరో లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. నిమజ్జన శోభాయాత్రలో ట్రాక్టర్ వెంట ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి సుమారు 35 వాహనాలతో గణేష్ విగ్రహాలను తరలించారు. వాహనాలపై ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డప్పులు, భజనలు, నృత్యాలతో యువత సందడి చేసింది. 'పెద్దల మాట జగదాటం.. ఆ తరం పెద్దల అడుగుజాడల్లో ఈ తరం యువత' అన్నట్టుగా యెన్కెపల్లి యువత సంప్రదాయాలను కొనసాగిస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాగింది. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# కరుణ అజయ్ ప్రసాద్‌కు ఘనంగా సన్మానం

**శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు**



**బషీరాబాద్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:** నూతనంగా సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన కరుణ అజయ్ ప్రసాద్‌ను బషీరాబాద్ ఉపసర్పంచ్ రజాక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కరుణ అజయ్ ప్రసాద్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేళ.. సేవే స్ఫూర్తి!

**ఆర్భాటాలకు దూరంగా.. విద్యార్థులకు అండగా జాహెద్**



**చేవెళ్ల, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచారు చేవెళ్ల బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ జాహెద్. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తన సొంత ఖర్చులతో కుర్చీలు, బీరువా, చెత్తబుట్టలు, విద్యా సామగ్రి తదితర అవసరమైన వస్తువులను అందజేశారు. పాఠశాలకు అవసరమైన సామగ్రిని సమకూర్చడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా అంతారం ఇబ్రహీంపల్లి వార్డులోని మదర్సా విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల మధ్య సేవా కార్యక్రమాలు చేపట్టి, వేడుకలను సమాజానికి ఉపయోగపడేలా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత, సామాజికవేత్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి. రామకృష్ణారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ హాజరై మహమ్మద్ జాహెద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాహెద్‌ను అభినందిస్తూ పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఊరడి రాంప్రసాద్, సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్‌రెడ్డి, బురాన్‌రాజు, మైనార్టీ నాయకులు యాసిన్, దాతర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవకార్ గోల్డ్ షాప్ వారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కంది శ్రవణ్ రెడ్డి

**ముఖ్య అతిథిగా విచ్చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్**



**ఉప్పల్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :** హబ్సీగూడ మెయిన్ రోడ్డులోని ప్రముఖ జ్యువలరీ సంస్థ నవకార్ గోల్డ్ షాప్ వారి ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ,హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి గణేష్ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం, నవకార్ గోల్డ్ షాప్ నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం,అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం



**బోయినపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** బాపూజీనగర్‌లో గణేష్ చతుర్థి సందర్భంగా నెలకొల్పిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. శుక్రవారం నవరాత్రి పూజలు అందుకున్న గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు.చివరి రోజు కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నవరాత్రులు పూజలందుకున్న మహా లడ్డూ ప్రసాదం కోసం లక్కీ డిప్ నిర్వహించగా శ్రీనిధికి లడ్డూ లభించింది. జంపన ప్రతాప్ స్వయంగా లడ్డూను అందజేసి శ్రీనిధిని శాలువాతో సత్కరించారు.అనంతరం మండపం నిర్వాహకులు జంపన ప్రతాప్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నరేందర్, మహేష్, మారుతి గౌడ్‌తో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో ఒయాసిస్ క్యాంటీన్

**ప్రారంభించిన చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**





**చేవెళ్ల, సెప్టెంబరు 25(ప్రజా జ్యోతి):** చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒయాసిస్ క్యాంటీన్‌ను శుక్రవారం కళాశాల చైర్మన్, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌ను పరిశీలించి విద్యార్థులకు అందించే సౌకర్యాలు, ఆహార నాణ్యతపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన అన్ని అధునాతన మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కళాశాలలో జిమ్, ఆట స్థలాలను ప్రారంభించామని చెప్పారు. విద్యార్థుల సౌకర్యం, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరిన్ని వసతులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రతినిధి వసుంధరాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, సత్యనారాయణ, హెచ్‌ఆర్ విజయభాస్కర్‌రెడ్డి, ఏజీఎం రవివర్మ, అజీమ్, చంద్రారెడ్డి, మాణిక్‌రెడ్డి, కిరణ్, ఇస్తారీ, రాంబాబు, సతీష్, యాదయ్యగౌడ్, జగన్‌మోహన్‌రావు, మోహన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీట్‌బెల్ట్‌తో నిమజ్జనానికి గణనాథుడు

. ట్రాఫిక్ నిబంధనలపై వినూత్న అవగాహన..
. ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఆకట్టుకున్న సందేశం



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 25.(ప్రజా జ్యోతి):** వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లిలో గణనాథుడు వినూత్న రీతిలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాడు. గణేశుడిని కారులో కూర్చోబెట్టి సీట్‌బెల్ట్ ధరింపజేసి నిమజ్జనానికి తరలించడం చూపరులను ఆకట్టుకుంది."దేవుడినైన నేను ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్నాను.. మరి మనం ఎందుకు పాటించకూడదు?" అనే సందేశాన్ని ఈ సందర్భంగా అందించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని ప్రమాదాలకు దూరంగా ఉండాలని, కుటుంబ సభ్యులతో కలిసి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని గణనాథుడి సందేశం చాటిచెప్పింది.

# పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఆర్థిక భరోసా

పరిగి ఎమ్మెల్యే డాక్టర్.టి. రామ్మోహన్ రెడ్డి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 25 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం అందించే చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డా.టీ. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే డా.టీ.రామమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 24 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ.పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని అన్నారు.పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ,సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల మహిళలు పెద్దలు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎద్దు పొడిచి వ్యక్తి మృతి



**ధారూర్, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి):** ఎద్దు పొడవగా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది స్టానికులు, పోలిసులు, తెలిపిన వివరాల ప్రకారం. మోమిన్ కుర్దు కు చెందిన బంటు శ్రీనివాస్(42) ఈ నెల 6న అదే గ్రామానికి చెందిన మల్లికార్జున్ పాలాన్ని దున్నడానికి కూలిగా వెళ్లాడు. పొలం దున్నుతున్న క్రమంలో శ్రీనివాస్ ను ఎద్దు పొడవడంతో తీవ్రంగా గాయపడ్డడు. గమనించిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో వికారాబాద్ ఓ ప్రైవేట్ అసుపత్రి కి తరలించారు. గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాదు. మృతిని భార్య సుగుణమ్మ పిర్యాదు మేరకు కేసు సమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఈ నెల 28న మండల స్థాయి క్రీడా పోటీలు

ఎం.ఈ.ఓ చెన్నయ్య

**ధారూర్, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి):** మండలంలోని పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల (దివ్యాంగులు) క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ నెల 28న కేరెల్లి జెడ్పీ హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ చెన్నయ్య శు క్రవారం ఓ ప్రకటన తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, పీఈటీలు పాల్గొనాలని కోరారు.

# వినాయక లడ్డు వేలం పాటలో రెండు లక్షల పదకొండు వేలకు కైవసం చేసుకున్న సర్పంచ్ అమీర్‌పేట్ సబితా గోవర్ధన్ రెడ్డి




**షాబాద్ సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి )** మల్లారెడ్డిగూడ: గ్రామంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వినాయక లడ్డూ వేలం పాట ఉత్సాహంగా సాగింది. ఈ వేలం పాటలో గ్రామ సర్పంచ్ అమీర్‌పేట్ సబితా గోవర్ధన్ రెడ్డి పాల్గొని రూ.2,11,000లకు వినాయక లడ్డూను కైవసం చేసుకున్నారు. భక్తులు, గ్రామస్తులు వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొనగా, సర్పంచ్ లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

**భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు**

వినాయకుడి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని సర్పంచ్ సబితా గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆట స్థలాలను కాపాడాలి.. అక్రమ దాబాను మూసివేయాలి






**అల్వాల్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ అల్వాల్ ఫుట్‌బాల్ గ్రౌండ్, మంగాపురం ఫుట్‌బాల్ గ్రౌండ్‌లను పరిరక్షించి, క్రీడా కార్యకలాపాలకే వినియోగించాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్ వర్మ డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా స్థానికులు పోరాడి కాపాడుకున్న ఈ ఆట స్థలాలను గత ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడాన్ని అప్పట్లోనే స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. ప్రస్తుతం ఈ రెండు ఫుట్‌బాల్ గ్రౌండ్‌లలో ఎలాంటి అనుమతులు లేకుండా దాబా ఏర్పాటు చేసి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల కోసం కేటాయించిన ఆట స్థలాలను వాణిజ్య అవసరాలకు వినియోగించడం సరికాదన్నారు.దాబా ఏర్పాటుకు ఎవరి అనుమతులు ఉన్నాయి? ఈ వ్యవహారం వెనుక ఎవరి హస్తం ఉంది? అనే అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని శ్రీనివాస్ వర్మ కోరారు. గతంలో ఇచ్చిన లీజు ఒప్పందాలను వెంటనే రద్దు చేసి, ఇంతకాలం గ్రౌండ్‌లను నిర్వహించి పరిరక్షించిన సంబంధిత క్రీడా సంస్థలు, వ్యక్తులకు వాటిని తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న దాబాను వెంటనే మూసివేసి, ఆట స్థలాలను పూర్తిగా క్రీడలకే పరిమితం చేయాలని కోరారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలు, క్రీడాభిమానులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని శ్రీనివాస్ వర్మ హెచ్చరించారు.

# ఆపదలో ఉన్న వార్డు ప్రజలకు అండగా అర్చన శ్రీనివాస్

రెండు వేర్వేరు కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం



**మేడ్చల్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ఆపదలో ఉన్న వార్డు ప్రజలకు అండగా నిలుస్తూ ఎల్లంపేట్ 24వ వార్డు కౌన్సిలర్ వాచపల్లి అర్చన శ్రీనివాస్ తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. వార్డుకు చెందిన రెండు వేర్వేరు కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించారు. 24వ వార్డులో నివసిస్తున్న వడ్డే కృష్ణ, అరుణ దంపతుల కుమారుడు చింటూకు ఇటీవల శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి చింటూను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చికిత్స ఖర్చులకు తోడ్పాటుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. చింటూ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా 24వ వార్డుకు చెందిన బక్క రామ్మూర్తి తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటుకు గురైన విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లిన కౌన్సిలర్ ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ చికిత్సకు సహాయంగా మరో రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న వార్డు ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ అర్చన శ్రీనివాస్ అండగా నిలుస్తున్నారని స్థానికులు తెలిపారు.

# గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు కలగాలి

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
తిమ్మాపూర్ లో శివాజీ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్





**కొత్తూరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు కలగాలని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో శివాజీ యూత్ వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ శుభకార్యం తలపెట్టినా,ఏ నూతన పనిని ప్రారంభించిన అందరికంటే ముందుగా పూజలందుకునే ఆదిదేవుడు విఘ్నేశ్వరుడని,మన జీవితంలో ఎదురయ్యే ఎటువంటి అడ్డంకులనైనా తొలగించి,విజయ తీరాలకు చేర్చే శక్తి గణనాథునికే ఉందని. బుద్ధికి,సిద్ధికి అధిపతి అయిన ఆ లంబోదరుని అనుగ్రహం ఉంటే కొండంత కష్టమైన మంచులా కరిగిపోతుందని భక్తుల బలమైన నమ్మకమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ కౌన్సిలర్ చంద్రకళ రాజేందర్ గౌడ్,మాజీ మాజీ ఎంపిటిసి నరసింహ గౌడ్,నాయకులు రణధీర్ గౌడ్,శివ చారి,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్వారీల దందాపై అధికారుల మౌనం.. ఫిర్యాదులు బేఖాతర్!

తక్షణమే క్వారీలను పరిశీలించాలని కౌన్సిలర్ల డిమాండ్



**మేడ్చల్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** ఎల్లంపేట్ పురపాలిక పరిధిలోని శ్రీరంగవరం, బండమాదారం రెవెన్యూ ప్రాంతాల్లో కొనసాగుతున్న ర్యాక్ సాండ్ క్రషర్, ఐజేఎం క్రషర్‌లకు సంబంధించిన క్వారీలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని కౌన్సిలర్లు ఆరోపించారు. క్వారీల్లో భారీగా రాళ్ల తవ్వకాలు, పేలుళ్ళు, క్రషర్ కార్యకలాపాలు కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ర్యాక్ సాండ్ క్రషర్ క్వారీల్లో జరుగుతున్న పేలుళ్ల ప్రభావంతో పరిసర ప్రాంతాల్లోని పలు ఇళ్లకు పగుళ్లు ఏర్పడి, పెచ్చులు ఊడిపడుతున్నాయని, దీంతో ప్రజలు ఇళ్లలో ఉండేందుకు భయపడుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు ఐజేఎం క్రషర్‌కు సంబంధించిన క్వారీల్లో భారీగా తవ్వకాలు జరుగుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో 200 నుంచి 300 అడుగుల వరకు లోతుగా తవ్వుతున్నారని తెలిపారు. తవ్వక ప్రాంతాల చుట్టూ తగిన రక్షణ చర్యలు లేకపోవడంతో రైతులు, పశువులు, స్థానిక ప్రజల భద్రతపై ఆందోళన నెలకొందన్నారు. క్రషర్ వాహనాల రాకపోకలతో రోడ్లు గుంతలమయంగా మారడంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, దుమ్ము, ధూళి కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్వారీల అనుమతులు, హద్దులు, తవ్వకాల పరిమితులు, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ నిబంధనలను సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు ఉంటే చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కౌన్సిలర్లు కత్తి వరలక్ష్మి సురేందర్, దాది నర్సింహా, ఓం ప్రకాష్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# సంకేపల్లిగూడ రైతుల భూసమస్యకు పరిష్కారం చూపాలి

రేడియల్ రోడ్డు బాధిత రైతులకు న్యాయం చేయాలి
రీ-సర్వే నిర్వహించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అలుగంటి మధుసూదన్ రెడ్డి



**షాబాద్ సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండలంలోని సంకేపల్లిగూడ గ్రామ రైతులు రేడియల్ రోడ్డు నిర్మాణం కారణంగా తమ భూములను కోల్పోతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తెలిపారు.రేడియల్ రోడ్డు కోసం భూముల సేకరణలో భాగంగా రైతుల భూముల కొలతలు, సరిహద్దుల విషయంలో స్పష్టత లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సంకేపల్లిగూడ గ్రామ పరిధిలో భూములను సమగ్రంగా రీ-సర్వే చేయించాలని కోరుతూ ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబును కలిసి రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

# గణపయ్యకు ఘన వీడ్కోలు.. లడ్డూలకు లక్షల వేలం

**చేవెళ్లలో పలు చోట్ల హోరాహోరీగా వేలం**

**రూ.2.80 లక్షల వరకు పలికిన ధర..**

**ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు, స్థానికులు**









**చేవెళ్ల, సెప్టెంబరు 25(ప్రజా జ్యోతి):** గణనాథుడి నిమజ్జన వేళ చేవెళ్లలో భక్తి సందడి నెలకొంది. వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పలు వార్డులు, గ్రామాల్లో లడ్డూ ప్రసాదాల వేలంపాటలు ఘనంగా నిర్వహించారు. గణపయ్య ప్రసాదాన్ని దక్కించుకునేందుకు భక్తులు, స్థానికులు పోటీపడటంతో లడ్డూలు లక్షల రూపాయల ధర పలికాయి. ఇబ్రహీంపల్లిలో మొదటి లడ్డూ ఏకంగా రూ.2.80 లక్షలకు అమ్ముడుపోవడం విశేషం.

చేవెళ్ల మున్సిపాలిటీ 5వ వార్డు పల్గుట్టలో నిర్వహించిన లడ్డూ వేలంలో పూలగూర్ల బుచ్చిరెడ్డి రూ.2,01,000కు వినాయక ప్రసాదాన్ని దక్కించుకున్నారు. 4వ వార్డు మల్కాపూర్‌లో జరిగిన వేలంలో మొదటి లడ్డూను పసులాది ప్రభాకర్‌గౌడ్ రూ.1,00,000కు కైవసం చేసుకున్నారు. రెండో లడ్డూను కాసుల రాముగౌడ్ దక్కించుకోగా, మూడో లడ్డూను పసులాది నర్సింలుగౌడ్ రూ.40,000కు సొంతం చేసుకున్నారు. విఘ్నేశ్వరుడి శాలువా రూ.21,000కు వేలం వెళ్లింది. మున్సిపాలిటీ 13వ వార్డు కేసారంలో గణేశ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో కేశపల్లి గురువీర్‌రెడ్డి, కటకం సునీల్ కలిసి రూ.1,80,000కు లడ్డూను దక్కించుకున్నారు. ఈ వేలం పాటను మున్సిపల్ వైస్‌చైర్మన్ కాసుల రాము గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 11వ వార్డు ఇబ్రహీంపల్లిలో గణేశ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొదటి లడ్డూను ఎన్ను మల్లారెడ్డి అండ్ సన్స్ (బాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి) రూ.2,80,000కు దక్కించుకున్నారు. రెండో లడ్డూను సిద్ధి వినాయక గ్రూప్ రూ.2,07,000కు కైవసం చేసుకుంది. వేలం సందర్భంగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. అల్లవాడ గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన వినాయక లడ్డూ వేలంలో యాలాల నర్సింహారెడ్డి రూ.1,76,000కు లడ్డూను సొంతం చేసుకున్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ వద్ద జరిగిన వేలంలో మాడి వెంకట్‌రెడ్డి రూ.1,00,116కు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. చేవెళ్ల మున్సిపాలిటీలోని 10 వ వార్డ్ రామన్నగూడ లో నిర్వహించిన హనుమాన్ గుడి వినాయకుని లడ్డు వేలంపాటలో రూ. 2 లక్షలకు, డాక్టర్ పెద్దోళ్ళ శ్రీనివాస్ లడ్డు దక్కించుకొన్నారు. చనువల్లి గ్రామంలో సోమ బ్రదర్స్ మొదటి లడ్డును లక్ష 71 వేలకు, రెండో లడ్డును నరసింహారెడ్డి లక్ష పది వేలకు సొంతం చేసుకున్నారు. గుండాల గ్రామంలో వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద మొదటి లడ్డూను పోలీస్ దయాకర్ రెడ్డి 2 లక్షల 21 వేలకు, రెండో లడ్డు తిప్పని వెంకటరెడ్డి లక్ష పదివేలకు సొంతం చేసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో లడ్డూ వేలాలు, నిమజ్జన కార్యక్రమాలతో భక్తి వాతావరణం నెలకొంది.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

**పిఎసిఎస్ చైర్మన్గా జనార్దన్ రెడ్డి బాధ్యతలు**

**చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారం**

**సొసైటీని అన్ని విధాల అభివృద్ధి చేయాలి**

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





**తాండూరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం ఎల్మ కన్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఎసిఎస్) నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని సల్లా గార్డెన్స్‌లో ఎల్మకన్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా పటేల్ జనార్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా గౌడి రాములుతో పాటు నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా చైర్మన్, వైస్ చైర్మన్, నూతన పాలకవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, రైతులకు మరింత మేలు జరిగేలా మీ పాలకవర్గం సమర్థవంతంగా పనిచేయాలని నూతన పాలకవర్గానికి సూచించారు. అలాగే రైతులకు మంచి సేవలు అందిస్తూ సొసైటీకి మంచి పేరు తీసుక రావడంతో పాటు సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. గతంలో సొసైటీ లు అంటే తలుపులు, ఇంట్లో సామాగ్రి అప్పు కిందికి తీసుకుపోతుండే వారని ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు అండగా ఉండడంతో ఏ విధమైన ఇబ్బంది లేకుండా రైతు రుణమాఫీ చేసి ఆదర్శంగా నిలిపారు అన్నారు. ఇప్పుడు సొసైటీలపై రైతులకు మంచి అభిప్రాయం ఉందన్నారు. కాగితాల్లో ఉన్న రికార్డు లను డిజిటలైజ్ చేశామని చెప్పారు. రైతుల అవసరాలకు తగ్గట్టుగా పంటల పెట్టుబడి కోసం రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఎంతో చరిత్ర కలిగిన సాగునీరు ప్రాజెక్టులైన కోట్పల్లి, జుంటుపల్లి, శ్రీరాముల వారి ప్రాజెక్టులను బాగు చేసుకుని, రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామన్నారు. అదేవిదంగా 110 కోట్ల నిధులతో కాగ్నా నది నుంచి తాండూరు పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో తాండూరు ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కల్పిస్తామన్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను సంవత్సరంలోపు అన్ని మండలాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. గత పాలకులు తాండూరు అభివృద్ధి చేయకుండా, హైదరాబాద్ కు, పబ్బులకు, ఫాంహౌస్ లకు పరిమితం అయ్యారని విమర్శించారు.

తాండూరు మండల అభివృద్ధి బాధ్యత మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తీసుకోవాలన్నారు. రైతుల సంక్షేమం, ప్రజల అభివృద్ధి, తాండూరు నియోజకవర్గ ప్రగతే మనందరి లక్ష్యం. అందరం కలిసి పనిచేసి తాండూరును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా**

**పురస్కారాలు.. మోమిన్ పేట్‌లో ఘనంగా కార్యక్రమం**




**మోమిన్ పేట్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ మండల పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని గురువారం మోమిన్ పేట్ ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో ప్రతిభను వెలికితీసేందుకు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయుల కృషి సమాజ నిర్మాణంలో కీలకమని, వారి సేవలకు గుర్తింపుగా పురస్కారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మేకవనంపల్లి పీఏసీఎస్ చైర్మన్ ఎం. శంకర్ యాదవ్, మోమిన్ పేట్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె. సురేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో మోమిన్ పేట్ ఎంఈఓ నర్సింలుతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పురస్కారాలతో అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, సమాజానికి మార్గనిర్దేశం చేసే బాధ్యత కూడా ఉపాధ్యాయులపై ఉందని అతిథులు పేర్కొన్నారు.

మండలంలోని ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా విద్యారంగంలో మరింత ఉత్సాహంతో పనిచేసే వాతావరణం ఏర్పడుతుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమం సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయుల్లో ఆనందోత్సాహాలు నెలకొనగా, సహచర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారికి అభినందనలు తెలిపారు.

## స్వచ్ఛ లక్ష్యం సహకారమయేనా

**మరమత్తులకు నోచుకొని ట్రాక్టర్**

**గ్రామ పరిసరాల్లో చెత్త కుప్పలు**





**ధారూర్, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి):** స్వచ్ఛ గ్రామాల లక్ష్యంగా గత ప్రభుత్వం ఇండ్ల నుండి చెత్త చెదారం సేకరించేందుకు గ్రామాలకు ట్రాక్టర్లు పంపినీ చేసింది. ప్రతిరోజు ఇంటి నుండి చెత్త తీసుకునేందుకు ట్రాక్టర్ వచ్చేది. గత నెల రోజులుగా అల్లపూర్ గ్రామంలో ట్రాక్టర్ మరమ్మతులకు చేరడంతో చెత్త సేకరణ తూతు మంత్రంగా మారింది. దీంతో గ్రామ పరిసరాల్లో చెత్త నిర్మూలన పేరుకుపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త డాక్టర్కు మరమ్మత్తులు చేసి చిత్త సేకరణ ప్రక్రియను సమృద్ధిగా కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కేరెల్లిలో రూ.1.21 లక్షలకు వినాయక లడ్డూ

**సొంతం చేసుకున్న రామకృష్ణారెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలోని హనుమాన్ మందిరంలో నవరాత్రుల పాటు భక్తుల పూజలు అందుకున్న గణనాథుడి లడ్డూ ప్రసాదం రూ.1.21 లక్షలకు వేలంలో పలికింది. గ్రామానికి చెందిన మంగమ్మొల్ల రామకృష్ణారెడ్డి అత్యధిక ధరకు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. గణేశుడి లడ్డూను సొంతం చేసుకునేందుకు పలువురు భక్తులు పోటీ పడగా, రామకృష్ణారెడ్డి పట్టుదలతో వేలంలో పాల్గొని రూ.1.21 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. గణనాథుడి ఆశీస్సులు తనకు, కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ లడ్డూను వేలంలో దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం యువత, నాయకులు, భక్తుల సమక్షంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.

## జిల్లా ఉత్తమ అవార్డులకు ఎంపికైనా ఆరుగురు ఉపాధ్యాయులు

**తోటి ఉపాధ్యాయుల అభినందనలు**



**ధారూర్, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి):** మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. బాలరాజ్, ఆనందం ( జెడ్. పి. హెచ్. ఎస్ నాగారం) బి. శ్రీనివాస్ ( ఏం. పి. పి. ఎస్ రుద్రరం), వై. దివ్య (ఏం. పి.యూ. పి. ఎస్ చింతకుంట), పి. గోపాల్ (ఏం. పి. పి. ఎస్ నాగసాన్ పల్లి), నరేందర్ (ఎం. పి. పి. ఎస్ అంతారం) ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారినీ పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడు మాణిక్యం, కార్యదర్శి సుదర్శన్, గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

## తాండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**త్వరలోనే సొంత భవన నిర్మాణం చేస్తాం**

**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు త్వరలోనే హైదరాబాద్ రోడ్డు మార్గంలో నూతనంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణం చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ నూతన కార్యాలయం నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనాలు పంపించామన్నారు. రిజిస్ట్రేషన్ సేవలలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు సిబ్బంది పనితీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇకపై నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించనున్నట్లు ప్రకటించారు. ప్రజలకు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే తగిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# అమ్రాది కలాన్‌లో పడకేసిన పాలన?

**అడుగుఅడుగునా నిర్లక్ష్యం**
**మురుగునీటితో కంపు..**
**పెరిగిన పిచ్చి మొక్కలు..**
**వెలగని వీధి దీపాలు..**
**నీటి తొట్టెలపై పట్టింపేదీ**
**సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను నిలదీస్తున్న గ్రామస్తులు**





**మోమిన్ పెట్.సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండల పరిధిలోని అమ్రాది కలాన్ గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు వీధులు, ఇళ్ల పరిసరాలు, మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గ్రామంలోని పలు ప్రాంతాల్లో గడ్డి, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో దోమలు, ఈగలు, పాములు, ఇతర విషపూరిత కీటకాల బెడద పెరుగుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పారిశుద్ధ్యంపై తక్షణమే దృష్టి పెట్టాలని కోరుతున్నారు. మురుగునీటితో దుర్వాసన.. దోమల బెడద
మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని ప్రజలు అంటున్నారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని, గ్రామంలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వెలగని వీధి దీపాలతో రాత్రివేళ ఇబ్బందులు గ్రామంలోని వీధి దీపాల నిర్వహణపై కూడా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో చీకటి నెలకొంటోందని, అత్యవసరంగా వీధి దీపాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. నీటి తొట్టెల నిర్వహణపై కూడా దృష్టి పెట్టాలి గ్రామంలోని నీటి తొట్టెల చుట్టూ పరిశుభ్రత, నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా నీటి తొట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.

**ప్రజా సమస్యలు కనిపించడం లేదా?**

పారిశుద్ధ్యం, మురుగునీరు, వీధి దీపాలు, నీటి తొట్టెలు వంటి కనీస మౌలిక సదుపాయాల విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామంలోని ప్రతి వీధిని పరిశీలించి ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అడుగుతున్నాం.. పరిష్కరించండి.. లేకపోతే ప్రశ్నిస్తాం!**

ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన సమస్యలను ఇకపై నిర్లక్ష్యం చేయవద్దని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. పిచ్చి మొక్కల తొలగింపు, మురుగు కాలువల శుభ్రత, నిలిచిపోయిన మురుగునీటి తొలగింపు, వీధి దీపాల పునరుద్ధరణ, నీటి తొట్టెల పరిశుభ్రత వంటి పనులను వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.సమస్యలను పరిష్కరించడంలో మరింత ఆలస్యం జరిగితే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు కోరుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.
ప్రజా సమస్యల పరిష్కారం కోసం అడుగుతున్నాం.. నిర్లక్ష్యం కొనసాగితే ప్రశ్నిస్తాం. అమ్రాది కలాన్‌కు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలి" అని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

# జర్నలిస్ట్ యూనియన్లపై ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం

**బహిరంగ క్షమాపణ చెప్పాలని టీయూడబ్ల్యూజె (హెచ్ -143) పరిగి కమిటీ డిమాండ్**



**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** జర్నలిస్ట్ యూనియన్లను ఉద్దేశించి పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని, ఆయన వెంటనే జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజె హెచ్-143) పరిగి నియోజకవర్గ కమిటీ డిమాండ్ చేసింది.
టీయూడబ్ల్యూజె (హెచ్-143)) జిల్లా మహాసభల నేపథ్యంలో నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. టీయూడబ్ల్యూజె హెచ్-143 ను "డూప్లికేట్ యూనియన్"గా, కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన యూనియన్‌గా అభివర్ణించారని, ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్‌కు సన్నిహితంగా ఉంటారని వ్యాఖ్యానించారని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అలాగే శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలోని యూనియన్ మాత్రమే "ఒరిజినల్ యూనియన్" అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.దఈ సందర్భంగా టీయూడబ్ల్యూజె (హెచ్-143) నియోజకవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులను రాజకీయ రంగు పులిమి మాట్లాడటం ఎమ్మెల్యే స్థాయికి తగదని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ పనిచేస్తుందని, తమ యూనియన్‌కు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికారంగం, జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్న వ్యాఖ్యలను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెంటనే ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని టీయూడబ్ల్యూజె (హెచ్-143) నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌పై స్పందించకపోతే నియోజకవర్గంలోని జర్నలిస్టులను ఏకం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఎస్ఐఆర్‌లో పొరపాట్లకు తావులేకుండా చూడాలి

**అర్హులైన ఓటరు పేరు తొలగకూడదు.. డూప్లికేట్, అనర్హులపై క్షుణ్ణంగా పరిశీలించాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దీపక్ తివారితో కలిసి ఆలంపల్లి 169, 170, శివారెడ్డిపేట 133, 134 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓల నుంచి ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, పెండింగ్‌లో ఉన్న నోటీసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు సరైన ధ్రువపత్రాలు సమర్పించని సందర్భాల్లో నిబంధనల ప్రకారం ఆర్ఐ ద్వారా పంచనామా నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల ఈఆర్ఓలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల వివరాల పరిశీలన, పాత ఓటర్ల జాబితాలతో మ్యాపింగ్, నో మ్యాపింగ్, అనోమలీస్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హులు, డూప్లికేట్ ఎంట్రీలు, చిరునామా మార్పులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ఇంటింటి వెరిఫికేషన్, ధ్రువపత్రాల పరిశీలన, డేటా ఎంట్రీ, మ్యాపింగ్ తదితర ప్రక్రియలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని బీఎల్ఓలను ఆదేశించారు. పెండింగ్ అంశాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రతి దరఖాస్తు, అభ్యంతరం, నోటీసు, ఫైల్ డిస్పోజల్ వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక, క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రక్రియపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన కల్పించేందుకు సంబంధిత నాయకులతో సమావేశాలు నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటుర్, డీఎస్పీ అంజయ్య, డీఆర్ఓ స్వర్ణలత, ఆర్డీఓ వాసుచంద్ర, మూడు నియోజకవర్గాల మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక మండపాల్లో డాక్టర్ మెతుకు ఆనంద్

**పలు మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ పట్టణంలోని పలు వినాయక మండపాలను బీఆర్ఎస్ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సందర్శించారు. ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు డాక్టర్ మెతుకు ఆనంద్‌కు స్వాగతం పలికారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వికారాబాద్ జిల్లా మరింత అభివృద్ధి చెందాలని డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ నూతన నాయకత్వానికి ఘన సన్మానం

**నూతన అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి భీమప్పకు ఉపాధ్యాయుల అభినందనలు**

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: పీఆర్టీయూ మండల అధ్యక్షుడు**





**బషీరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పీఆర్టీయూ నూతన కమిటీకి చెందిన అధ్యక్షుడు ఎం. రవీందర్, ప్రధాన కార్యదర్శి కె. భీమప్ప, గౌరవ అధ్యక్షుడు మొగులప్పను మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఐడీ కార్డులను స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎం. రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సంఘం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, విద్యారంగ అభివృద్ధికి సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవికాంత్ ఈశ్వర్ గౌడ్ విజయ్ కుమార్ శ్రీనివాస్ గౌడ్ జిల్లా నాయకులు ఎల్లప్ప మధు గౌడ్ సద్దాం హుస్సేన్ నవీన్ రెడ్డి కార్తీక్ పలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఖోఖోకి ఎంపికైన చింతపట్ల విద్యార్థులు

**రికార్డు స్థాయిలో 14 మంది విద్యార్థుల ఎంపిక**

**విద్యార్థుల్ని అభినందించిన హెచ్ఎం శోభాదేవి**



**యాచారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు చింతపట్ల విద్యార్థులు ఎంపికయ్యారు. చింతపట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు రికార్డ్ స్థాయిలో 14 మంది ఎంపికయ్యారు. ఇబ్రహీంపట్నం గురుకుల్ విద్యాపీట్ లో గురువారం నిర్వహించిన జోనల్ లెవెల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో ఖో ఖో విభాగంలో అత్యున్నత ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి మాట్లాడుతు.. విద్యార్థులను అభినందనలు తెలిపారు. విజయంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణ కోచింగ్ బాగా తోడ్పాడిందన్నారు. ఉపాధ్యాయులు సురేష్, చంద్రశేఖర్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు జిల్లాస్థాయిలో మరింతగా రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కొత్తూరులో ఆదర్శ యూత్ వినాయక నిమర్జనం

**హాజరైన మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**



**కొత్తూరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ లోని ఆదర్శ యూత్ వినాయక నిమజ్జనంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిమర్జనంలో చిన్నారుల వేషధారణతో కొత్తూరు పట్టణం మారు మోగింది.ఈ కార్యక్రమంలో వీరమొని శివ ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండి కృష్ణ,సిటీ కేబుల్ వెంకటేష్, ఆదర్శ యూత్ సభ్యులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో.. సేవా సంకల్పం!

**మోదీ ప్రజాజీవితానికి 25 ఏళ్లు పూర్తి సందర్భంగా చేవెళ్లలో శిబిరం**

**మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల, సెప్టెంబరు 25(ప్రజా జ్యోతి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల్లో భాగంగా చేవెళ్లలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి తెలిపారు. బీజేపీ, బీజేవైఎం చేవెళ్ల శాఖల ఆధ్వర్యంలో చేవెళ్ల--కేసారం రోడ్డులోని ఏజీఎస్ కన్వెన్షన్‌లో 26 న ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, సీనియర్ నాయకుడు కంజర్ల ప్రకాశ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. రక్తదానం ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, అవసరమైన వారికి రక్తం అందేలా సహకరించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువతతోపాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అత్తెల్లి అనంత్‌రెడ్డి కోరారు.

# ఇనాంగూడ చెరువులో ఘనంగా నిమజ్జనోత్సవం

## అబ్దుల్లాపూర్ మెట్టు సర్పంచుల ఆలోచన అభినందనీయం... మల్ రెడ్డి రంగారెడ్డి

## సేవలందించిన సిబ్బందికి సర్పంచుల ఆధ్వర్యంలో ఘన సత్కారం







**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథులు శుక్రవారం ఇనాంగూడ చెరువులో కొలువుదీరిన గంగమ్మ ఒడికి చేరారు. భారీ సంఖ్యలో భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు తరలివచ్చినప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులు,రెవెన్యూ, పారిశుద్ధ్య, వైద్య శాఖల అధికారులు,ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు నిమజ్జనోత్సవాన్ని సాఫీగా నిర్వహించేందుకు దోహదపడ్డాయి.

**పోలీసుల పకడ్బందీ ఏర్పాట్లు**

నిమజ్జనానికి గణేష్ విగ్రహాలతో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వై. అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఇనాంగూడ చెరువు పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల రాకపోకల నియంత్రణ, నిమజ్జనం అనంతరం భక్తులు సురక్షితంగా తిరిగి వెళ్లేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగింది.

అబ్దుల్లాపూర్మెట్ సర్పంచుల ఏర్పాటుచేసిన కార్యక్రమం అభినందనీయం

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ రెండు చెరువులు అభివృద్ధి చేయడం జరిగిందని, 30 ఎకరాల ఇనం గూడ చెరువును టూరిజంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు, నిమజ్జనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని సత్కరించుకునేందుకు అబ్దుల్లాపూర్మెట్ సిబ్బంది ఒక మంచి కార్యక్రమానికి శ్రీకరం చూడడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మల్కాజ్గిరి సిపి సుమతి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్,వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీవో శ్రీవాణి తదితరులు హాజరై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.

**సేవలకు సర్పంచుల సెల్యూట్**

గణేష్ నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఎండా, వర్షాన్ని లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వైద్య సిబ్బంది సేవలను అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులు గుర్తించారు. ప్రజల భద్రత కోసం అహర్నిశలు శ్రమించిన సిబ్బందిని అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.మంచి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కష్టపడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి గౌరవించడం ద్వారా సర్పంచులు మానవీయతను చాటుకున్నారు. ప్రజల పండుగ విజయవంతం కావడం వెనుక ప్రత్యక్షంగా కనిపించని అనేక మంది సిబ్బంది శ్రమ ఉందని గుర్తించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుర్రా రేఖ మహేందర్ గౌడ్,బింగి దేవదాస్ గౌడ్, చిలుక మధుసూదన్ రెడ్డి, కొత్తపల్లి జైపాల్ రెడ్డి, గండిచెరువు సర్పంచ్ జక్క రవీందర్‌రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్, కవాడిపల్లి సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్‌రెడ్డి, ఇనాంగూడ సర్పంచ్ దేశారం రాఘవేందర్‌గౌడ్, అనాజ్‌పూర్ సర్పంచ్ రాజపాక నవనీత మహేష్, గుంతపల్లి సర్పంచ్ అంతటి హేమలత జంగయ్యగౌడ్, చిన్న రావిరాల సర్పంచ్ పబ్బతి బాలకృష్ణగౌడ్, జాఫర్‌గూడ సర్పంచ్ ఎర్ర వెంకటేశ్‌యాదవ్, పిగ్లీపురం సర్పంచ్ కోట ప్రభాకర్‌రెడ్డి, లష్కర్‌గూడ సర్పంచ్ అల్లె ఐలయ్యయాదవ్, బలిజగూడ సర్పంచ్ ఉప్పు మాధవి నవీన్, మజీద్‌పూర్ సర్పంచ్ మేడిపల్లి ప్రియా చంద్రశేఖర్‌గౌడ్, బాటసింగారం సర్పంచ్ ఎర్రవెల్లి గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో ఘనంగా వినాయకుడి నిమజ్జనం

## గంగమ్మ ఒడిన చేరిన గణనాథులు
## హోరాహోరీగా సాగిన లడ్డూ వేలం
## రూ.10.15 లక్షలకు మహాగణపతి లడ్డూ ప్రసాదం సంగం రమేష్ కైవాసం చేసుకున్నారు
## 35 వాహనాలతో సాగిన గణేష్ శోభాయాత్ర
## ఒకేసారి తరలిన వినాయక విగ్రహాలు
## పెద్దల మాట జగదాటం పెద్దల అడుగుజాడల్లో యువత
## రూ.4 లక్షలకు జీవన్‌గూడ యెన్కెపల్లి క్రికెట్ టీమ్
## రూ.2.15 లక్షలకు లడ్డూ దక్కించుకున్న కావలి సుభాష్





**మొయినాబాద్: సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అన్ని వినాయక విగ్రహాలను ఒకేసారి నిమజ్జనానికి తరలించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణేష్ శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై బోలో గణేష్ మహారాజ్ అంటూ నినాదాలు చేశారు. యెన్కెపల్లి మహాగణపతి లడ్డూ ప్రసాదానికి నిర్వహించిన వేలం హోరాహోరీగా సాగింది. చివరకు లడ్డూ ప్రసాదాన్ని సంఘం రమేష్ రూ.10 లక్షల 15 వేలకు దక్కించుకున్నారు. అలాగే జీవన్‌గూడ యెన్కెపల్లి క్రికెట్ టీమ్ లడ్డూను రూ.4 లక్షలకు కైవసం చేసుకుంది. ముదిరాజ్ సంఘానికి చెందిన కావలి సుభాష్ రూ.2 లక్షల 15 వేలకు మరో లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.

నిమజ్జన శోభాయాత్రలో ట్రాక్టర్ వెంట ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి సుమారు 35 వాహనాలతో గణేష్ విగ్రహాలను తరలించారు. వాహనాలపై ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డప్పులు, భజనలు, నృత్యాలతో యువత సందడి చేసింది.'పెద్దల మాట జగదాటం.. ఆ తరం పెద్దల అడుగుజాడల్లో ఈ తరం యువత' అన్నట్టుగా యెన్కెపల్లి యువత సంప్రదాయాలను కొనసాగిస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాగింది. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో యెన్కెపల్లి 9 వ వార్డ్ కౌన్సిలర్ ప్రభాకర్



యాదవ్,11 వ వర్డ్ కౌన్సిలర్ మధ్య పాగు మహేష్ ,గ్రామ పెద్దలు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# యెన్కెపల్లి ,జీవన్ గూడ చిన్ని కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## గణనాథుడి లడ్డూ వేలం
## రూ.1,00,400లకు లడ్డూ ప్రసాదం కైవసం చేసుకున్న ఆంజనేయులు
## యెన్కెపల్లి జెల్లెల అమరేందర్ యాదవ్ రూ.55 వేలతో లడ్డూ ప్రసాదం



**మొయినాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి జీవన్‌గూడలో చిన్ని కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ ప్రసాదం వేలం పాట ఉత్సాహంగా జరిగింది. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా ధరలు పలికారు. వేలం పాటలో ఆంజనేయులు రూ.1,00,400లకు లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం యెన్కెపల్లికి చెందిన జెల్లెల అమరేందర్ యాదవ్ రూ.55,000లకు మరో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులను యూత్ అసోసియేషన్ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. యువత సమష్టిగా పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు. లడ్డూ ప్రసాదం వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉత్సవాల నిర్వహణ, సామాజిక కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు

## మున్సిపల్ చైర్మన్ జాం రవి



**శామీర్ పేట్,సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు కలుగుతాయని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి అన్నారు. శుక్రవారం లక్ష్మాపూర్ లోని వివిధ గణేష్ మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా మండపాలను సందర్శించి గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదలను స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏ శుభకార్యం తలపెట్టినా,ఏ నూతన పనిని ప్రారంభించిన అందరికంటే ముందుగా పూజలందుకునే ఆది దేవుడు విఘ్నేశ్వరుడని,మన జీవితంలో ఎదురయ్యే ఎటువంటి అడ్డంకులనైనా తొలగించి,విజయ తీరాలకు చేర్చే శక్తి గణనాథునికే ఉందన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ నీరజ్ గౌడ్, నాయకులు కామిడి బాబుదొర, నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, తాటికొండ రవి గౌడ్, కటికెల గోపి, బందెల ప్రభాకర్, కోల విద్యాకర్, బాలేష్,రామ సేన యూత్ నిర్వాహకులు తాటికొండ కార్తీక్ గౌడ్, కటికెల లక్కీ ముదిరాజ్, కటికెల అభి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన కార్యకర్తలకు న్యాయం ఎప్పుడు?

## అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా.. పట్టించుకునే నాథుడే లేడు
## కార్యకర్తల సమావేశమే పెట్టలేదంటూ ఊరెళ్ల కాంగ్రెస్ నేత షరీఫ్‌ఖాన్ ఆవేదన



**చేవెళ్ల, సెప్టెంబరు 25(ప్రజా జ్యోతి):** కష్టకాలంలో పార్టీ జెండాను మోసి కాంగ్రెస్‌కు అండగా నిలిచిన కార్యకర్తలను అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదని ఊరెళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షరీఫ్‌ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరిగేదెప్పుడని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా కార్యకర్తల సమావేశం నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు ప్రస్తుతం తమ సమస్యలను చెప్పుకునే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలను పార్టీ పెద్దలు గుర్తించాలని షరీఫ్‌ఖాన్ కోరారు. ఇప్పటికైనా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకోవాలని, పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యం



**శామీర్ పేట్, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి)** ఇంటి నుంచి పనికి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మజీద్ పూర్ గ్రామానికి చెందిన కీర్తన (19) ఈ నెల 23న ఉదయం 8.30గంటలకు ఇంటి నుండీ పనికి వెళ్లి తిరిగి రాలేదు. రావల్ కోల్ గ్రామంలోని నర్సరీలో గత నాలుగు నెలలు పని చేస్తోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కీర్తన లైట్ బ్లూ టాప్, బ్లాక్ లెగ్గిన్, బ్లాక్ చున్నీ ధరించి ఉందని ఆమె ఆచూకీ తెలిపినవారు జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ కు 8712663689 నెంబర్ కు సమాచారం అందించాలని సీఐ గురువయ్య గౌడ్ కోరారు.

# హబ్సిగూడ గణనాథుడి సేవలో అసెంబ్లీ స్పీకర్



**ఉప్పల్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:** హబ్సిగూడా ప్రధాన రహదారిపై నవకర్ జువెలరీ షాప్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు సుమారు 5వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలి

## గుడిసెలు లేని వనపర్తి జిల్లా లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.




**వనపర్తి :** మొదటి విడతలో ఇంటి నిర్మాణం ప్రారంభించుకొని వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు ఒకేసారి బిల్లులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి ఆర్థిక స్తోమత లేక కట్టుకోలేని పేదలకు కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు.ప్రతి పేదవానికి ఒక పక్కా ఇల్లు ఉండాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని 100% విజయవంతం చేసేందుకు వనపర్తి జిల్లాలో గుడిసెల్లో నివసించే ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే కాకుండా.. ఆర్థిక స్తోమత లేక ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు ప్రభుత్వమే ముందుకు వచ్చి లబ్ధిదారునికి కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు నిర్మించి ఇచ్చే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులతో శుక్రవారం వనపర్తి ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆత్మగౌరవం కొరకు ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలి అనే సంకల్పంతో ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని మొదటి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని దానితోపాటు గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అదేవిధంగా గోడలు ఉండి పైకప్పు రేకులు పెంకులతో ఉన్న వారికి పైకప్పు వేసుకునే విధంగా రెండో విడతలో నియోజకవర్గానికి మరో 2000 ఇళ్ళ చొప్పున మంజూరు చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంలో వనపర్తి నియోజకవర్గం లో మొదటి విడత మంజూరు చేసిన ఇళ్లలో ఆర్థిక స్థోమత లేక దాదాపు 300 మంది మంజూరు ఉత్తర్వులు పొంది ఇల్లు నిర్మించుకోలేదని అలాంటి వారికి లబ్ధిదారులు ఒప్పుకుంటే కాంట్రాక్టర్ ద్వారా నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ పథకంలో లబ్ధిదారులు కాంట్రాక్టర్ బ్యాంకరు ముగ్గురు పేరున ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి పని జరిగే విధంగా విడుతలవారీగా ముందుగా డబ్బులు లబ్ధిదారుని ఖాతాలో జమ చేసి అనంతరం కాంట్రాక్టర్ కు బదిలీ చేయడం జరుగుతుంది. 418 చదరపు కడుపులో 9 పిల్లర్లు రెండు అడుగుల బేస్మెంట్ వరకు వేసి, సిమెంట్ ఇటుకలతో ఒక హాల్, బెడ్ రూమ్, కిచెన్, లాటరిన్ బాత్రూమ్ తో కూడిన చక్కని ఇందిరమ్మ ఇంటిని కాంట్రాక్టర్ ద్వారా నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.లబ్ధిదారులు ఒప్పుకొని స్వచ్ఛందంగా కాంట్రాక్టర్ తో ఒప్పందం చేసుకుంటే మూడు నెలల్లోనే ఇల్లు పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తే కొందరు అప్పులు తీసుకు వచ్చి అవసరం లేకున్నా ఎత్తయిన బేస్మెంట్లు నిర్మించు కొని ఇల్లు పూర్తి అయ్యేవరకు అప్పుల పాలవుతున్నారని దానివల్ల వారు పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. అవసరం బట్టి నాన్యమైన ఇళ్ళు కట్టుకోవాలి తప్ప అనవసర ఆర్భాటాలకు వెళ్లి అప్పుల పాలు కావద్దని లబ్ధిదారులను సూచించారు.మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు త్వరలో ఒకేసారి మొత్తం పేమెంట్ చేసే విధంగా ప్రభుత్వము ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసిందని తెలియజేశారు.దేశంలో ఎల్ నీనో ప్రభావం వచ్చే జూలై వరకు ఉంటుందని అందువల్ల ప్రజలు ఉన్న నీటిని చాలా పొదుపుగా వాడుకోవాలని నల్లాలు ఓపెన్ చేసి వదిలేయడం సరికాదని నీటి విలువను గుర్తించాలని చెప్పారు. విద్యుత్ వినియోగం సైతం అవసరం మేరకు మాత్రమే వాడాలని ప్రభుత్వం డబ్బులు ఇచ్చినా విద్యుత్తు నీరు దొరికే అవకాశం లేదని తెలియజేశారు.వనపర్తి నియోజ కవర్గంలో మొదటి విడతలో 3500 ఇళ్లు మంజూరు చేయగా అందులో 3164 ఇళ్లకు మంజూరు పత్రాలు ఇవ్వ డం జరి గిందని, రెండో విడతలో 258 వెరసి 3422 లబ్ధిదా రులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు దారి చేయడం జరిగిం ది. ఇందులో ఇప్పటివరకు 1040 ఇల్లు పూర్తి స్థాయిలో నిర్మించుకొని మిగిలినవి వివిధ నిర్మాణ స్థాయిలో ఉన్నాయన్నారు.

# నిమజ్జన ఉత్సవ సమితి కీలక కార్యవర్గానికి సన్మానం



**హుజురాబాద్** హుజురాబాద్ పట్టణంలో గణపతి నిమజ్జన ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా పనిచేసిన గణపతి నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వహణ కమిటీని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిమజ్జన ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విష్ణుదాసు గోపాల్‌రావు, గౌరవ సలహాదారులు మంచికట్ల మురళి, కళ్లెపు సుధాకర్‌రావు, గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిమజ్జనం అనంతరం ఉత్సవ సమితిని ప్రత్యేకంగా పిలిచి సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారని తెలిపారు. కార్యక్రమంలో జరిగిన మంచి, చెడు, లోటుపాట్లను సమీక్షించుకోవడం ద్వారా భవిష్యత్ ఉత్సవాల్లో వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. హుజురాబాద్‌లో గణపతి నిమజ్జనం ఎన్నడూ లేనివిధంగా సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో జరిగిందని తెలిపారు. మున్సిపల్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మండపాల నిర్వాహకులతో చర్చించడం వల్ల ప్రతి ఒక్కరూ సూచనలను పాటించారని పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం కురిసినప్పటికీ సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు 12 గంటల పాటు గణపతి విగ్రహాలు ఊరేగింపుగా తరలివచ్చాయని తెలిపారు. మంగళ వాయిద్యాలు, మహిళల కోలాటాలు, చిన్నారుల నృత్యాలు, డప్పు చప్పుళ్లతో భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని అభినందించారు.నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడంలో మున్సిపల్ పాలకవర్గం, సిబ్బందితో పాటు ఆర్డీఓ జలకుమారి, తహసీల్దార్ నరేందర్, ఏసీపీ మాధవి, సీఐలు కరుణాకర్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరూ సమష్టిగా పనిచేయడంతో నిమజ్జన కార్యక్రమం విజయవంతమైందన్నారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని, కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లు నిమజ్జన ఉత్సవ సమితి కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిమజ్జన ఏర్పాట్లలో విశేషంగా పనిచేసిన మున్సిపల్ సిబ్బందిని కూడా సత్కరించారు. చైర్పర్సన్ సుహాసిని మాట్లాడుతూ.. నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వహణ కమిటీ 200 శాతం అంకితభావంతో పనిచేసిందని, వారి సహకారం మున్సిపల్ పాలకవర్గానికి ఎంతో దోహదపడిందని అన్నారు. సమితి అందించిన సేవలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. రాబోయే బతుకమ్మ, దసరా పండుగలను కూడా ఇదే స్ఫూర్తితో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ సమితి సహకారం అవసరమని పేర్కొన్నారు.అనంతరం నిమజ్జన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చైర్పర్సన్ సుహాసిని, కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కన్నన్ దురైరాజు, నల్లగోని రాకేష్, కోరపల్లి సురేష్, సలహాదారులు అంకతి వాసు, కనకం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు అయిత సందీప్, పంజాల సతీష్, కోశాధికారి కొమురవెల్లి సంతోష్, కార్యవర్గ సభ్యులు భూసారపు శ్రీనివాస్, ఆకుల సదానందం, నూనె సదానందం, కందుల సందీప్, నాగకోయల్ కార్ సుమన్, మేకల మల్లేష్, మేకల తిరుపతి, కొమురవెల్లి రాజు, దామెర అనురాగ్, సందమల్ల బాబు, పాషా సౌండ్స్ ఉల్ఫత్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూల కుండీలలో వినాయక నిమజ్జన కార్యక్రమం







**కరీంనగర్** కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆపదలో సహాయానికి రా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని 24వ డివిజన్ లోని మెహర్ నగర్ లో మట్టి వినాయకులను పూలకుండీలలో నిమజ్జనం చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలనుఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసి అలాగే నిమజ్జనం సందర్భంగా పూలకుండీలను ఉచితంగా పంపిణీ చేసి వాటిలో మట్టి విగ్రహాల నిమజ్జనం చేసినట్లు ఆ మట్టితో పూల కుండీలలో పూల మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించామని అని పేర్కొన్నారు. ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, సభ్యులు తుమికి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జై దుర్గ భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఉప్పల్ గణనాథుడి నిమజ్జన ఊరేగింపు

25 సంవత్సరాలుగా పల్లకిలో ఉప్పల్ నుండి ట్యాంక్ బండ్





**ఉప్పల్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:** ఆధునిక కాలంలో వాహనాలపై నిమజ్జన యాత్ర సాగుతుంటే ఇక్కడ ఉప్పల్ లో భక్తులు భుజాలపై పల్లకిని మోస్తూ కాలినాటికన ట్యాంక్ బండ్ సాగడం విశేషం.ఉప్పల్ నుండి ట్యాంక్ బండ్ వరకు గత 25 సంవత్సరాలుగా గణేశుని పల్లకిలో ఊరేగించడం అనేది ఒక అద్భుతమైన భక్తి రసపూరితమైన సంప్రదాయం. యాంత్రికతకు దూరంగా పూర్వకాలపు సంప్రదాయ పద్ధతిలో సాగే ఈ ఊరేగింపు ఉప్పల్ ప్రాంతం గణేష్ ఉత్సవాల్లోనే ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమం బలవంతా చారి మధు, రవి దుర్గ భవాని ఫ్రెండ్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్విఘ్నంగా కొనసాగుతుందని తెలిపారు సహకరించిన భక్తులకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

# ఉప్పల్ ప్రధాన రహదారిలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్వాగత వేదిక





**ఉప్పల్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** భాగ్యనగర్ ఉత్సవ సమితి కమిటీ ఉప్పల్ కన్వీనర్ ఆకుల రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని స్వాగత వేదికలో పలువురు హిందూ సోదరులు మండపం నిర్వహకులు భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పల్ ప్రధాన రహదారి లో గణనాథులకు ఘనంగా స్వాగతం పలికారు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు ప్రముఖ పట్టణ పెద్దలు రాజకీయ నాయకులకు ఆహ్వానించి ఆకుల రాకేష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి మెమొంటోలను అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు రాజకీయ నాయకులు వినాయకుని భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వినాయకుడి లడ్డూ ప్రసాదం వేలం

పెద్ద లడ్డూను రూ.లక్షకు దక్కించుకున్న ప్రమోద్ (మీసేవ)

చిన్న లడ్డూను రూ.32 వేలకు కైవసం చేసుకున్న నవీన్






**బషీరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ మహా ప్రసాదం వేలం శుక్రవారం నిర్వహించారు. ఈ వేలంలో పెద్ద లడ్డూను బషీరాబాద్‌కు చెందిన ప్రమోద్ (మీసేవ) రూ.లక్షకు కైవసం చేసుకున్నారు. చిన్న లడ్డూను నవీన్ రూ.32 వేలకు దక్కించుకున్నారు.వేలం అనంతరం ఆలయ పూజారి, యువ నాయకుడు రోహిత్ మహారాజ్ లడ్డూ ప్రసాదాలను వేలం విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న వారికి విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, విఘ్నేశ్వరుని ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవాలి.

మోమిన్ పేట సిఐ జి వెంకట్.



**మోమిన్ పేట సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** నేటి సమాజంలో యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని తనకాళ్లపై తాను నిలబడాలని మోమిన్ పేట సిఐ జి వెంకట్ తెలిపారు. శుక్రవారం మోమిన్ పేట మండల కేంద్రంలో నూతనంగా ఎంజిఐ. భూమి ఇవి, ఎలక్ట్రిక్ స్కూటర్ షాపును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు వ్యక్తి నైపుణ్యాన్ని అలవర్చుకొని తన కాళ్ళ పైతాను నిలబడే, స్వయం ఉపాధిని ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమానులు నరేష్ మల్లేష్, స్థానిక ఎస్సై భరత్ భూషణ్,మల్లేశం దుర్గం చెరువు, పోచారం వెంకటేష్, ఆయా గ్రామాల యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI